పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# నేహారెడ్డి కి హైకోర్టులో షాక్ తగిలింది

### ఎవరి ఈ నేహారెడ్డి వై.సీ.పీ ఎం.పీ.విజయసాయి రెడ్డి కుమార్తె



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 26 :**

విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీ.ఆర్.జడ్ నిబంధనలను ఉల్లం ఘించి నేహారెడ్డి కట్టిన కాంక్రీట్ ప్రహరీగోడ విషయం లో చర్యలు తీసుకోవడానికి జీ.వీ. ఎం.సీ అధికారులకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చిం ది. కూల్చివేత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరిస్తూ స్థాయి నివేదికను సమర్పించాలని తెలిపింది. తదుపరి విచారణ ను సెప్టెంబర్ 11 వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవిల తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు శుక్రవా రం ఉత్తర్వులు జారీ చేసింది. భీమిలి బీచ్ సమీపంలో శాశ్వత నిర్మాణాలు చేపడు తున్నా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్ట డం లేదని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. శుక్రవారం జరిగిన విచార ణలో పిటిషనర్ తరపున న్యాయవాది పొన్నాడ శ్రీవ్యాస్ వాదనలు వినిపించారు. వై.సీ.పీ రాజ్య సభ సభ్యుడు విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి కి హైకోర్టులో చుక్కెదురు అయింది. విశాఖ జిల్లా భీమిలి బీచ్ కు సమీపం లో నిర్మించిన ప్రహరీగోడ కూల్చివేత పై స్టేటస్ కో ఇవ్వాలన్న ఆమె అభ్యర్థనను హైకోర్టు తోసి పుచ్చింది. ఈ విషయంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వు లు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# గిరి గ్రామాలలో పెరుగుతున్న విష జ్వరాలు, డెంగీ మలేరియా టైఫాయిడ్.!

### వైద్యం కోసం ఆసుపత్రుల్లో రోగుల తాకిడి!

### ఇప్పుడే ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ అత్యవసరం!

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలి!



**(స్టాప్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు)**
**పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 26:**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ విధించాల్సిన సమయం ఆసన్నమైంది.అల్లూరి ఏజెన్సీలోని వివిధ ప్రభుత్వ వైద్య కేంద్రాలలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడి గిరిజన ప్రజానీకం విలవిలాడుతున్నారు. సకాలంలో ప్రాణాలను కాపాడుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రోగులు పోటెత్తుతున్నారు.దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగుల తాకిడి అధికమైంది.గత కొంతకాలంగా ఎడతెరిపిలేని వర్షాలు,కురిసి ఇప్పుడిప్పుడే ఎండలు కాస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు అల్లూరి జిల్లా వ్యాప్తంగా విజృంభిస్తున్నాయి. డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు తమ ప్రతాపాన్ని గిరి ప్రజలపై చూపిస్తున్నాయి.దీంతో ఎక్కడ చూసినా,ఏ గ్రామంలో చూసిన రోగుల తాకిడి అధికమైంది. అధికార యంత్రాంగం చేపట్టాల్సిన చర్యలు సకాలంలో చేపట్టగా పోవడం కూడా ఈ అనర్థం ఉధృతం అవ్వడానికి కారణంగా చెప్పొచ్చు. అల్లూరి జిల్లాలో ప్రతి సంవత్సరం జూలై నెల నుండి సెప్టెంబర్ నెల వరకు సీజనల్ వ్యాధుల తాకిడి అధికంగా ఉంటుంది.అయితే దీనికి అనుగుణంగా ఏజెన్సీలో ప్రత్యేక వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల్సిన అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో పరిస్థితి అదుపుతప్పి అవకాశం అధికంగా కనబడుతుంది. ఇప్పటికైనా అధికారులు కల్పించుకొని జిల్లా వ్యాప్తంగా రోగాల బారిన పాడిన వారి ఆరోగ్య పరిస్థితి గమనించి సకాలంలో స్పందించి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి .అల్లూరి జిల్లాలో గత కొంతకాలంగా ఈ రోగాలు రోజురోజుకీ ఉధృతం అవుతున్న తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో మరింత ముదిరి రోగులు ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితిలు నెలకొన్నాయి. రోగుల దిన పరిస్థితిని తమకు అనుకూలంగా చాలా ప్రాంతాలలో ఆర్ఎంపీ డాక్టర్లు మలుచుకుని వారి ప్రాణాల మీదకు తీసుకువచ్చే పరిస్థితి నెలకొంది.తమకు తెలిసిన మిడిమిడి జ్ఞానంతో వైద్యం చేయడం రోగుల ప్రాణాలకు తీవ్ర నష్టాన్ని కలిగించే అవకాశం అధికంగా కనిపిస్తుంది.అల్లూరి జిల్లాలోని ఇప్పటివరకు అసలు ఎన్ని మలేరియా, టైఫాయిడ్,డెంగి కేసులు నమోదు అయ్యాయి అన్న వివరాలు కూడా లేని పరిస్థితి. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు చేసే వైద్య పరీక్షలు నాసిరకంగా కూడా ఉంటున్నాయి.సరైన టెక్నీషియన్లు నియమించకపోవడం వలన వారు చేసే పరీక్షలు రోగులు ఎటువంటి వ్యాధులు లేవని ఫలితాలు వస్తున్న మైదాన ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు చేసుకుంటే ఆ రోగులకు డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకర జబ్బులు ఉన్నట్లు తేలుతుంది.దీంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధులకు పరీక్షలు చేసుకోవాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. జ్వరాల బారిన పడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు అక్కడ ఉంటే టెక్నికల్ అసిస్టెంట్లు సరైన విధంగా పరీక్షలు నిర్వహించకపోవడంతో చాలా ప్రాంతాలలో రోగులు ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితిలో నెలకొన్నాయి.అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుని అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో హెల్త్ ఎమర్జెన్సీ విజించి రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు.

# డిఆర్ డిపో మంజూరు చెయ్యండి మహాప్రభో...!

### నిత్యావసరానికై నిత్యం నడవాల్సిందే..! -నాలుగు గ్రామాల గిరిజనుల వినతి

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు26:**

నిత్యవసర సరుకుల కై నిత్యం 12 కిలోమీటర్లు కాలినడకన రాకపోకలు సాగించాల్సి వస్తుందని, తమకు ప్రత్యేకంగా డిఆర్ డిపో మంజూరు చేస్తే రేషన్ సరుకుల కై తాము పడుతున్న కష్టాలు తీరుతాయని మండలంలోని మంప పంచాయితీ, అతి మారుమూల గల పూతపల్లిగంగవరం, టిటోరాళ్ల వీధి, రాళ్లగడ్డ దొడ్డవరం, గొడుగులమ్మ బంధ గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. తమ గ్రామాలకు రోడ్డు మార్గం ద్వారా చేరుకోవాలంటే సుమారు 50 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని, అదే కాలినడకన అయితే సుమారు 12 కిలోమీటర్లు ప్రయాణించాలని ఆ నాలుగు గ్రామాల గిరిజనులు తెలిపారు. ప్రతినెల డిఆర్ డిపో ద్వారా ఇచ్చే రేషన్ సరుకుల కై మంప గ్రామం వెళ్లాలంటే 12 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సి వస్తోందని, నడవలేని పక్షంలో సుమారు 50 కిలోమీటర్లు డబ్బులు వెచ్చించి ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు. తమ నాలుగు గ్రామాలకు ప్రత్యేకంగా



జిసిసి ద్వారా డి ఆర్ డిపో ఏర్పాటుకు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకొని తమ కష్టాలను గట్టెక్కించాలని ప్రాధేయ పడుతున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..!

### విశ్వ హిందూ పరిషత్ -60 వ షష్ట్యాబ్ధి ఉత్సవాలు

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు26**

మండలంలోని శింగవరం గ్రామంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ మండల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. జిల్లా కో ఆర్డినేటర్ ఈరే మల్లిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాంత పరియోజనా ప్రముఖ్ శ్రీమతి అమలేశ్వరి, జిల్లా ధర్మాచార్య బండారు సోమరాజు, జిల్లా ధర్మ చారకులు రీమెల అప్పలరాజు, జిల్లా అర్చక సంఘం ప్రతినిధి డి.ధర్మ రాజు, అల్లూరి జిల్లా ధర్మ రక్షకులు కాకూరు వీర్రాజు, కె. మత్యరాజు,నర్సింగరావు , సూర్య నారాయణ, రాఘరామాచారి, జి చిన్నబ్బాయి , కృష్ణారెడ్డి మండల అధ్యక్షులు కె సోమరాజు,చింతపల్లి మండల అధ్యక్షులు సెగ్గే నెహ్రూ, జికేవీధి మండల అధ్యక్షులు ఎమ్ సూర్య నారాయణ తదితర ఆధ్వర్యంలో మండల నలుమూలల నుండి సుమారు 25 గ్రామాల గ్రామ సభ్యులు 217 మంది సభ్యులు హాజరై మండల కేంద్రంలో ర్యాలీనిర్వహించారు. ఇదిలా ఉండగా మండలంలోని సింగవరం, బాలారం గ్రామాల్లో స్థానికులు కృష్ణాష్టమి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నసంతర్పణనిర్వహించారు. అటుపై రాత్రి గ్రామంలో నిర్వహించిన ఉట్టి కొట్టుడు కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది.





## కాకరపాడు కొయ్యూరు

# రోడ్డు దుస్థితి...!

### ముందే గొప్పు.. ప్రక్కకుదిగితే ముప్పు..!

### రోడ్డుకి ఇరువైపులా గుంతలతో వాహనచోదకుల అవస్థలు

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు24**




అది ముందే గొప్పు, దానికి తోడు రోడ్డుకి ఇరువైపులా గుంతలు ఉండడంతో వాహన చోధకులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు. మండల కేంద్రానికి ప్రధాన రహదారియైన కాకరపాడు కొయ్యూరు మధ్యగల రోడ్డు వెడల్పు లేక, అటు పై రోడ్డుకిరువైపులా తుప్పలు ఉండడంతో వాహన చోదకులు నిత్యం ఇబ్బంది పడుతూనే ఉన్నారు. దీనికి తోడు కాకరపాడు దగ్గరలోని బ్రిడ్జి వద్ద మలుపుతో కూడిన గొప్పు గల రోడ్డుకిరువైపులా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో ఇక్కడ వాహనాలు ఎదురెదురుపడినప్పుడు రోడ్డు దిగలేక, అలాగని ముందుకు వెళ్లలేక, తప్పని పరిస్థితులలో ఏదో ఒక వాహనం వెనకకు వెళ్లక తప్పడం లేదు. ఇక్కడ నిత్యం ఇదే పరిస్థితి చోటు చేసుకుంటుంది. దీనిపై సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇక్కడ రోడ్డు వెడల్పు చేయడంతో పాటు, రోడ్డుకి ఇరువైపులా గల గుంతలు పూడ్చాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు.

# గిరిజన విద్యార్థుల ప్రాణాలు ప్రభుత్వానికి పట్టదా...?

### చింతపల్లి, కొయ్యూరు జెడ్పిసి సభ్యులు బాలయ్య, నూకరాజు డిమాండ్.



**చింతపల్లి ఆగష్టు 26 పెన్ పవర్**

అచ్యుతపురం ఫార్మా కంపెనీ ఘటనకు మృత్యువాత పడిన కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి 50 లక్ష్యాలు, స్వల్పంగా గాయపడిన వారికి 25 లక్షల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం శుభ పరిణామమే, అదే క్రమంలో కోటవురుట్ల కైలాసపట్నం ప్రైవేట్ క్రిస్టియన్ మిషనరీ వసతి గృహంలో విద్యనాభ్యసిస్తున్న విద్యార్థులకు వసతి గృహ నిర్వాహకులు విషహారం తిని ముగ్గురు గిరిజన విద్యార్థులు మృతిచెందితే రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాలకు 10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం దురదృష్టకరమని చింతపల్లి, కొయ్యూరు జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య, వార నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రైవేట్ వసతి గృహంలో కలుషిత ఆహారం తిని మృతి చెందిన ముగ్గురు గిరిజన విద్యార్థులు, అచ్యుతపురం ఫార్మా కంపెనీలో మృతి చెందిన మృతులకు తేడా ఏమిటని వారి ప్రశ్నించారు. గిరిజనులకు, గిరిజన నేతలకు ప్రభుత్వం వ్యత్యాసం చూపించడం బాధాకరమైన విషయమని వారు ఆరోపించారు. ఏ సంఘటన ఏ విధంగా జరిగినా మృతులు మనుషులే కదా... అని వారు ప్రశ్నించారు. గిరిజనులు అంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి చులకన చూపుగా ఉందని వారు ఆరోపించారు. ముక్కు పచ్చలారని చిన్నారులకు విషహాహారం తిని మృతి చెందడంతో ఆ కుటుంబాలు ఎంత క్షోభకు గురవుతున్నారో ప్రభుత్వానికి తెలుసా అని ప్రభుత్వానికి వారు నిలదీశారు. గిరిజన విద్యార్థులపై వివక్ష చూపడం విడిచిపెట్టి అచ్చుతపురం ఫార్మా కంపెనీలో మృతి చెందిన మృతులకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చినట్లుగానే, విషహారం తిని మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. గిరిజన మేధావులారా, గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాలు, గిరిజన విద్యార్థి సంఘాలు గిరిజన విద్యార్థులపై వివక్షత చూపడంపై ఆలోచన చేసి మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరిగేలా పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం మృతి చెందిన గిరిజన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో గిరిజన విద్యార్థి సంఘాలు, గిరిజన ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి ఉద్యమిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు.



# గిరిజన చట్టాలకు తూట్లు

### 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ దర్జాగా అక్రమ నిర్మాణం చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

**అరకులో పెన్ పవర్ 26**

అరకులోయ గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాల్నీ కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు.ఎటువంటి అనుమతులు లేకున్నా దర్జాగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు.కళ్లకు కట్టినట్టు అక్రమ నిర్మాణాలు దర్శనం ఇస్తున్న వాటిని అడ్డుకోవడం లో అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు భగ్గుమంటున్నాయి.దీంతో 1/70 ,పీసా చట్టాలు అటకెక్కి దర్శనం ఇస్తున్నాయని ప్రధాన ఆరోపణలు.మండలోని చొంపి పంచాయతీ కొత్త వలస గ్రామం రోడ్డు పక్కనే దుకాణం వద్ద ఓ గిరిజనేతరుడు 1/70 చట్టాన్ని తుంగలో తొక్కి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనల్ని తిలోదాకలిచ్చి అక్రమ నిర్మాణం చేపడుతున్నాడు.బహుల అంతస్తుల భవన నిర్మాణం చివరి దశకు చేరుకున్న సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం గమనార్హం. పాలకులు , అధికారులు నిర్లక్ష్యం వల్ల అక్రమ కట్టడాలు పెచ్చుమిరిపోతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.గిరిజన ప్రాంతంలో గిరిజనులకు రక్షణ కవచం గా ఉండే 1/70 , పీసా చట్టాలు నిర్వీర్యం అవుతున్నా సంబంధిత అధికారులు నోరు మెదకపోవడం ప్రశ్నార్ధకం.ప్రస్తుత పరిస్థితుల్లో గిరిజన చట్టాలు , హక్కులు కేవలం పేపర్ల వరకే పరిమితం అవుతున్నాయ అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.మండల కేంద్రం పరిధిలో ని అక్రమ కట్టడాలు నిర్మితమవ్వడం అధికారులు, పాలకుల్లో చలనం లేకపోవడం చాప కింద నీరులా అక్రమ కట్టడాలు బినామీల, లాడ్జ్ లు , శాస్వత గృహాలు , వాణిజ్య సముదాయాలు, దర్శనం ఇవ్వడం దానికి అద్దం పట్టే విధంగా ఉందని స్థానిక గిరిజన ప్రజలు, పలువురు, బహిరంగంగా నే చర్చించుకోవడం ఆసక్తి గా మారింది.జీవనొపాది కోసం గిరిజనులకు సర్వ హక్కులు ఉన్న వారి షెడ్డుల్ని కూల్చేయడం విమర్శలకు దారితీస్తోంది.అదే గిరిజనేతరులు, బడాబాబులు ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్న గిరిజన చట్టాలు , హక్కులతో పనే లేదని ఆ చట్టాలు సైతం వారి చేతుల్లో బందీ అవుతున్నాయన్న విమర్శలున్నాయి.దానికి నిదర్శనం అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు పుట్ట గొడుగుల పుట్టుక రావడం విశేషమనే చెప్పక తప్పదు.క్షేత్ర స్థాయిలో ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని అడ్డు కట్ట వేయకపోతే భవిష్యత్తులో గిరిజనేతరుల ఆగడాలకు అంతే లేకుండా పోతుందని అంటున్నారు. గిరిజన చట్టాలు , హక్కుల్ని పటిష్టంగా అమలు చేసి అక్రమ నిర్మాణాలను సంబంధిత అధికారులు అడ్డు కట్ట వేయాలని ప్రజలు , పలువురు కోరుతున్నారు.

# భారీ గంజాయిని పట్టుకున్న సబ్బవరం పోలీసులు

## పోలీసులకు అభినందించి, రివార్డ్ అందజేసిన జిల్లా ఎస్పీ

## విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ








**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 26**
జిల్లా పోలీసు కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ దీపిక ఐపీఎస్ ఆధ్వర్యంలో సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ఎత్తున గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.55 లక్షల 75 వేలు విలువగల 912 కేజీల గంజాయిని, అనకాపల్లి జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుండి ఒక లారీ, 4 మొబైల్ ఫోన్లు మరియు రూ.15 వేలు నగదును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసులకు, అధికారులకు అభినందించి నగదు రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, సబ్బవరం ఇన్స్పెక్టర్ పిన్నింటి రమణ, ఎస్సై ధనుంజయ్ మరియు వారి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును సన్మానించిన వైసీపీ నేతలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 26**
రాష్ట్ర వైసీపీ ఎస్టి సెల్ అధ్యక్షునిగా నియమితులైన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజును గూడెం కొత్త వీధి మండల వైసిపి నాయకులు పాడేరు వెళ్లి పాడేరు క్యాంప్ కార్యాలయంలో దుస్సాల్వా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు,లకవరపేట ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ, కంకిపాటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏకడమిక్ సీజన్ కారణంగా జర్రేల ఆసుపత్రిలో రోగులతో రద్దీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్26**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో కిటకిట లాడుతుంది. అసలే ఎకడమిక్ సీజన్ వర్షాలు పడుతుండడంతో తాగే నీరు, వాతావరణం కలుషితమై అనేకమంది గిరిజనులు అనారోగ్యం పాలవుతున్నారు. దీంతో రోగులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్నారు.జర్రేల, మొండిగడ్డ, వంచుల పంచాయతీ ప్రజలు జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికే వెళుతూ ఉంటారు.అయితే రోగులు ఎక్కువ మంది కావటంతో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనంగా సిబ్బందిని నియమించాలని పలువురు కోరుతున్నారు.




# పచ్చదనంతో పర్యావరణం

## ఒక్క ముక్క నాటి చూడు 100 మంది ప్రాణాలు కాపాడుతుంది

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 26. :**
విశాఖ తూర్పు నియోజక వర్గం పరిధి 19వ వార్డు వాసవానిపాలెం లో గల ప్రభుత్వ మత్స్యకార పాఠశాలలో ద్వారకా నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు దస్క్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథైన లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రొఫెసర్ ఎన్.వీ బీ.ఎస్ ఎస్. ప్రసాద్ స్కూల్ కి విచ్చేసి స్కూల్ యొక్క ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. తద్వారా కాలుష్య రహిత సమాజాన్ని స్థాపించాలని తద్వారా సమాజానికి కలుషితము లేని సమాజాన్ని ఇవ్వాలని బోధించారు. అలాగే మరో అతిథి మొదటి వైస్ గవర్నర్ డి. సూర్య ప్రకాష్, మరియు రెండో వైస్ గవర్నర్ కే.వీ. సుబ్బరాజు, నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి వ్యక్తి ఒక మొక్క నాటి స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ కి తోడ్పడాలని చెప్పారు. ద్వారక నగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పీ .జీ.లక్ష్మీనారాయణ, కార్యద ర్శి పి.జీ. ప్రసాద్, కోశాధికారి, బీ. హనుమంతు రావు, రీజనల్ చైర్ పర్సన్, కే.ఎస్. కుమార్, డిస్టిక్ చైర్పర్సన్ పేర్ల భాస్కర రావు , ఏ యూ మాజీ వైస్ ఛాన్సలర్ టి. గోపాలకృష్ణ , వివిధ లైన్స్ సభ్యులు ద్వారకా నగర్ లైన్స్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయడం జరిగింది.




## కళ్యాణం, కమనీయం,మంగళధ్వనులతో శ్రీ మంగళ గౌరి సమేత శ్రీ వైశాఖేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం






**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 26 :**
కొమ్మాది అన్నంరాజు నగర్ లో కొలివై ఉన్న శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న శ్రీ మంగళగౌరి సమేత శ్రీ వైశాఖేశ్వర స్వామి ఆలయ ద్వాదశ వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కుంభాభిషేకం మరియు శాంతి కళ్యా ణం మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ నేతేటి చక్రధర్ శర్మ మరియు ఉప అర్చ కులు మధువదన్ శర్మ ఆధ్వర్యంలో విగ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం సర్వతో భద్ర మండపా రాధన అష్టోత్తర కలశ స్థాపన, అగ్నిప్రతిష్ట, మండపాలకు పునః పూజలు, స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన రుద్రాహోమం పూర్ణాహు తి సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీ మంగళ గౌరి సమేత శ్రీ వైశాఖేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం రుత్వికులు సహాయ సహకారం తో ఆలయ ధర్మకర్తలు అన్నంరాజు సత్యనారా యణ,రమాదేవి దంపతులు చేతులు మీద కార్యక్రమం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించినట్లు ఆలయ ప్రధాన అర్చుకు లు నేతేటి చక్రధర్ శర్మ తెలిపారు.

## శ్రీ కృష్ణాష్టమి సందర్భముగా.. ఇస్కాన్ టెంపుల్ ను దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 26**
శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పచ్చమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు సాగర్ నగర్ లో ఉన్న ఇస్కాన్ టెంపుల్ సందర్శించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జీవీఎంసీ 92వ వార్డు గోపాలపట్నం, ఇందిరానగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు 89 వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించింది

### సి.పి.ఔదార్యానికి సిబ్బందితో పాటుగా, నగర ప్రజలు హర్షం




**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 26 :**
మతిస్థిమితం లేకుండా ఒంటరిగా అర్ధరాత్రి బయట వర్షంలో ఉన్న మహిళను స్వచ్ఛంధ ఆశ్రమంలో చేర్పించిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్ ఆదివారం అర్ధరాత్రి నగర సి.పి కమిషనరేట్ పరిధిలో పర్యటనలో ఉండగా ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధిలోని జోడుగుళ్ళపాలెం, మలుపు వద్ద అర్ధరాత్రి 02:00 గంటల సమయంలో మతిస్థి మితం లేకుండా వర్షంలో ఒంటరిగా ఉన్న ఒక నడి వయస్సు మహిళను గమనించిన సిపి గారు కంట్రోల్ రూం నకు ఫోన్ చేసి, ఆ మహిళ వద్దకు సంబంధిత స్టేషన్ నుండి పోలీసులను పంపి, సదరు మహిళకు రక్షణ కల్పించి, సేఫ్ ప్లేస్ కు తరలించమని, అనంతరం సచ్చంధ ఆశ్రమంలో చేర్పించి సదరు ఫోటోను, చేర్పించి న వివరాల ను తన వాట్సాప్ కు పంపి దృవీక రించమని ఆదేశించారు.కంట్రోల్ రూం అందించి న సమాచారం మేరకు, సి.పి అదేశాలనను సరించి తక్షణం ఆరిలోవ పోలీసు స్టేషన్ నుండి ఒక ఏ.ఎస్.ఐ, ఒక మహిళా హోం గార్డు తో మహిళ ఉన్న ప్రాంతానికి చేరుకొని, ఆమెను సురక్షిత ముగా కాపాడి, జి.వి.ఎం.సి లో భాగముగా ఉన్న స్వచ్ఛంధ సేవా సంస్థ యొక్క ఏ.యు.టీ. డి (టి ఎస్ ఆర్ కాంప్లెక్స్) ఆశ్రమం లో చేర్పించి, సదరు ఫోటో ను పంపడం జరిగి నది.నగర భద్రతతో పాటుగా, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పాటుపడే సి.పి.ఔదార్యానికి సిబ్బందితో పాటుగా, నగర ప్రజలు తమ హర్షం తెలియజేశారు.

# విశాఖ శ్రీ శారదా పీఠంలో కృష్ణాష్టమి వేడుకలు

### భక్తి భావంతో కృష్ణ భగవానుడికి అభిషేకం -ప్రత్యక్ష గో పూజలో పాల్గొన్న భక్తులు

### వీనుల విందుగా భగవద్గీత గానామృతం -అలరించిన కోలాట ప్రదర్శన

### సందడి చేసిన చిన్ని కృష్ణులు, గోపికలు

**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 26**
విశాఖ పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి ఆదేశానుసారం, విశాఖ శ్రీ శారదా పీఠంలో కృష్ణాష్టమి వేడుకలను ఎంతో వైభవంగా, భక్తి పారవశ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉదయం శ్రీ కృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా పీఠ ప్రాంగణం వేద మంత్రాలతో మార్మోగి భక్తుల మనసులను పులకరింపజేసింది. పూజ అనంతరం, భక్తులు భగవద్గీత గానామృతంలో పాల్గొన్నారు. జన్మాష్టమి సందర్భంగా కృష్ణుడికి ఎంతో ఇష్టమైన ప్రత్యక్ష గో పూజ నిర్వహించారు, దీనిలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులే స్వయంగా గోమాతకు పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీ హరిహర కోలాట బృందం, సుజాతనగర్ వారిచే నిర్వహించిన కోలాటం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. అనంతరం ఉట్టి కొట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. కృష్ణుడు మరియు గోపికల వేషధారణలో చిన్నారులు పాల్గొని సందడి చేశారు. ఉత్సవాల ఆద్యంతం భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవంతో నిండి, ప్రతి కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# లా కళాశాలల న్యాయ విభాగ వ్యాస రచన పోటీలు

## ధర్మాల లక్ష్మికి ద్వితీయ బహుమతి



**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 26 :**
స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విశాఖ జిల్లా కోర్టులో అన్ని లా కళాశాలల న్యాయ విభాగ విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో పెదగంట్యాడ నెల్లిముక్కు గ్రామానికి చెందిన ఎన్ బి ఎన్ లా కాలేజీ విద్యార్థిని ధర్మా ల లక్ష్మికి ద్వితీయ బహుమతి లభించింది.ఈ కార్యక్రమంలో విశాఖ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బెవర సత్యనారాయణ, బార్ అసోసియేషన్ సెక్రెటరీ డి సురేష్ కుమార్, సీనియర్ అడ్వకేట్ పి.వి.యస్.ఏ రవీంద్రనాథ్ ల పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ లా కళాశాలల విద్యార్థు లలో చట్టాలందు పూర్తి అవగాహన కల్పించేం దుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం పోటీలో ద్వితీయ బహుమతి గెలుపొందిన ధర్మాల లక్ష్మికి సర్టిఫికెట్, బహు . మతి అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, వివిధ న్యాయ కళాశాలల విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ తెరిసా జయంతి ఉత్సవాలు



**గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 26**
వై సి పి రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి మార్దుపూడి పరదేశి ఆధ్వర్యంలో మదర్ థెరిసా 114 వ జయంతి సందర్భంగా గాజువాక మాజీ శాసన సభ్యుడు తిప్పల నాగిరెడ్డి మదర్ థెరిసా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ.మదర్ థెరిసా 1910 ఆగష్టు 26 తేదీన ఆమె స్కోప్జే మేసిడోనియ్ జన్మించిన అలబేనియా దేశానికీ చెందిన రోమన్ కేథలిక్ సన్యాసిని ఆమె పేద వారిని ప్రేమ చూస్తూ.పేదల సంరక్షణ కోసం తనను తాను అంకితం చేసుకొవటానికి దైవిక ప్రరణ భావించి ఎంతో మందికి కోష్టి రోగులకు,ఎయిడ్స్ రోజులకు తన వారీల భావించి ప్రేమతో సేవ చేసేవారని అన్నారు,ఈ కార్యక్రమం లో సభ అధ్యక్షులు మార్దుపూడి పరదేశి,పల్లా చిన్నతల్లి,ధర్మాల శ్రీనివాస్ రెడ్డి గొందేశీ శ్రీనివాస్ రెడ్డి ,గంగులూరి రోజారాణి,పిట్టా రెడ్డి,సంపంగి ఈశ్వర్ రావు,గొందేశీ వెంకట రమణా రెడ్డి కర్రి దళినాయుడు,మంత్రి శంకర్ నారాయణ,పల్లా పెంటరావు ,వాసా అప్పలరెడ్డి,తిప్పల స్వాతి,గొందేశీ ప్రభాకర్ రెడ్డి,గొందేశీ రాము,కణితి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్..

### మెకానిక్ గుల్లెల లక్ష్మణరావు గాయాలు.






**చింతపల్లి ఆగస్టు 26 పెన్ పవర్**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో మరుమత్తు పనుల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. విద్యుత్ మీటర్ మరమ్మత్తు చేస్తుండగా వైర్లు కాలిపోయి మెకానిక్ గుల్లెల లక్ష్మణరావు కు గాయాలయ్యాయి. విద్యుత్ మీటర్ మరమ్మత్తు చేస్తున్నప్పుడు కరెంటు తీగలు కాలిపోయి దట్టమైన పొగలు అలముకున్నాయి. దీంతో రోగులంతా భయాందోళన కు గురై బయటకు పరుగులు తీశారు. కొద్ది సేపటికి పొగలు తగ్గాయి,దీంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఆదివారం ఉదయం నుంచి ఈ ఆసుపత్రికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సుపరిడెంట్ ప్రభావతి ఆదేశాల మేరకు ఓ మెకానిక్ మరమ్మత్తు చేస్తుండగా వైర్లు కాలిపోయి.. అతడికి గాయాలయ్యాయి. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అవసరమైతే విశాఖపట్నం తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# జర్నలిస్టు ఎండి రాజ్‌కి డా.బి.ఆర్. అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డు









**పరవాడ ( పెన్ పవర్ )ఆగస్టు 26**
విజయవాడ అమరావతి నడిబొడ్డున పౌర గ్రంధాలయంలో మదర్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక, సేవా కార్యక్రమంలు చేసిన వారిని గుర్తించి నాలుగైదు రాష్ట్రాలు వారికి అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ఈ. బోనంగి గ్రామానికి చెందిన ఎండి రాజ్ కి ప్రఖ్యాత డా. బి. ఆర్. అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎండి రాజ్ మాట్లాడుతూ ఈ అవార్డు ఇచ్చిన మదర్ సర్వీస్ సొసైటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు, భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమంలు చేపడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ ఎమ్మెల్యేలు, సినీ ఆర్టిస్టులు, నేషనల్ ఎన్జీవో ప్రతినిధులు, టీవీ ఆర్టిస్టులు, రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతినిధులు సింగర్లు తదితరులు పాల్గొన్నారు.

# సినర్జిన్ ఫార్మాలో మూడుకి చేరిన మృతుల సంఖ్య

## రూ" కోటి రూపాయలు నష్టపరిహారం అందించినట్లు వెల్లడించిన కలెక్టర్ విజయ కృష్ణన్




**పరవాడ (పెన్ పవర్ )ఆగస్టు 26**
జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ సంస్థ, యూనిట్ -3 లో గురువారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల సంఖ్య మూడుకి చేరింది. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా గాయపడిన కార్మికులను ఇండస్ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. చికిత్స పొందుతున్న క్షతగాత్రులలో ముగ్గురు కార్మికులు జార్ఖండ్ వాసులుకాగా, ఒకరు విజయనగరం జిల్లాకు చెందినవారిగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రమాదం జరిగిన రోజు చికిత్స పొందుతూ ఒకరు మరణించగా, 22 సంవత్సరాల వయస్సు గల రోయ అంగిరియా చికిత్స పొందుతూ తేదీ 24-8-24 తెల్లవారుజామున మరణించగా, 21 సంవత్సరాల వయస్సు గల లాల్ సింగ్ పుర్తి తేదీ 25-8-24 రాత్రి 8-15 గంటల సమయంలో మరణించారని తెలిపారు. వీరిద్దరూ జార్ఖండ్ వాసులని, వారి కుటుంబ సభ్యులకు, ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను తేదీ 25-8-24న అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా విజయనగరం జిల్లా వాసి 35 సంవత్సరముల వయస్సు గల కె. సూర్యనారాయణ ఇండస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 6-50 గంటలకు మరణించారని తెలిపారు. వీరి కుటుంబ సభ్యులకు (తేదీ 27-8-24) కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెక్కును అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.

# భూ బాధితుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

## సిపిఐ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 26**
భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ ఆధ్వర్యంలో పెందుర్తి, బర్ధన్ నగర్ కాలనీలో విజయవాడలో జరగబోయే సదస్సు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ జిల్లా నాయకులు, కార్యకర్తలు ఆగస్టు 28న విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో జరగబోయే భూ బాధితుల రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో 5 ఏళ్లుగా రాష్ట్రంలో జీరాయితి, బంజరు భూములను దోచుకోవటంలో అధికారులు, వైసిపి నాయకులు, మంత్రులు, శాసనసభ్యులు అజెండాగా భూ కబ్జాలు చేశారని, దీనిపై భారత కమ్యునిస్టు పార్టీ- సీపీఐ భూ బాధితులను సేకరించి, రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధంకు సమాయత్తం అవుతున్నామని దీనికై ఆగస్టు 28 న విజయవాడలో భూ బాధితుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు భూములు కోల్పోయిన భాదితులు,



ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే పేదలు ఆక్రమణలో ఉన్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజయవాడ సదస్సు వేదికగా విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పెందుర్తి శాఖ కార్యదర్శిగా ఎన్ అసిరినాయుడు కాలనీ వాసులు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెహరా భాస్కరరావు






**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 26**
జీవీఎంసీ 91, 92వ వార్డు, పాత గోపాలపట్నం, వెంకటాపురం ఏరియాలలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి పంచరాత్రి మహోత్సవములకు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కంపర సత్తిబాబు, గొలగాన కొండబాబు, జి సంతోష్, జి. రాజు,నైదాన రామకృష్ణ, సురేష్, ఉప్పిలి కనకరాజు, ఉరుకూటి శ్రీనివాసరావు, పీతల అప్పలరాజు, దాలిపోయిన శంకర్రావు, నూనెల అప్పలరాజు, పల్లా సూరిబాబు, సిరా జగన్నాద్, కే శ్రీను, జి శ్రీను, ఆలయ కమిటీ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# సత్తెమ్మ తల్లికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ వంశీరెడ్డి




**గాజువాక : పెన్ పవర్,ఆగస్టు 26**
జీవీఎంసీ 65 వ వార్డు రాజీవ్ మార్గ్ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండగ మహోత్సవానికి కమిటీ ఆహ్వానం మేరకు జీవీఎంసీ 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారి పండుగను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ప్రతినిధులను అభినందించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సూరిశెట్టి శివ, మద్దాల అప్పారావు, 65వ వార్డు జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు రెయ్యి రత్న, పిట్టా ప్రకాష్ రెడ్డి, డిల్లేశ్వరరావు, గాంధీ, రాంబాబు, గూన శ్రీను, కరెంటు నాయుడు. మహిళలు యువకులు ఆలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**గాజువాక: పెన్ పవర్, ఆగస్ట్ 26**
కృష్ణాష్టమి వేడుకులలో పాలొగిన్న పల్లా కార్తీక్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పల్లాకార్తీక్ స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధానకార్యదర్శి నమ్మి సింహాద్రి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు మరియు నమ్మి అప్పలరాజు నక్క మోహన్ ఉరుకుటి ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణతత్వం అనుసరణీయం

## భీమిలి ఎమ్మెల్యే గంటా





**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 26 :**
శ్రీకృష్ణుని భగవద్గీత సారం అందరికీ అనుసరణీ యమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీ టి.టి.డి. కళ్యాణ మండపంలో ఆధ్యాత్మిక జీవన సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం జరిగిన కృష్ణాష్టమి వేడు . కల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థి దశ నుంచే కృష్ణతత్వంపై అవగాహన పెంచుకుంటే భవిష్య త్ లో ఎదురయ్యే సవాళ్లను సునాయాసంగా ఎదుర్కొనే సామర్థ్యం అలవడుతుందని ఉద్బో దించారు. ధ్యాన సాధన వల్ల మానసిక రుగ్మ తలు తగ్గుముఖం పట్టి శారీరక ఆరోగ్యం మెరు గుపడుతుందని తెలిపారు,గురు శిక్షణలో ధ్యానాన్ని నేర్చుకోవడంతో అనేక సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవన మార్గాన్ని చూపుతున్న ఆధ్యాత్మిక జీవన సంఘం అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థా . పక అధ్యక్షుడు ఎస్.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న వంశీకృష్ణ శ్రీనివాస్










**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 26. :**

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నరు ,విశాఖ జనసేన పార్టీ కార్యాల యంలో 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో నూతన వధూవరు లకు తాళిబొట్టు ,పట్టుబట్టలు, పెళ్లి ఖర్చుల నిమిత్తం నగదును ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.42 వార్డ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జగదీష్ జన్మదినో త్సవం సందర్భంగా రైల్వే న్యూ కాలనీలో కేక్ కటింగ్ చేయించి ,సాలువా వేసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులతో పాటు ఎమ్మెల్యే విష్ణుకుమా ర్ రాజు పాల్గొన్నారు .రైల్వే న్యూ కాలనీ సుబ్బ లక్ష్మి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ కృష్ణాష్టమి వేడుక లో పాల్గొన్నారు,గొల్ల కంచర పాలెం లో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలో పాల్గొ ని ,స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్ర మంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు. 39 వ వార్డులో శ్రీ వివేకానంద ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి కృష్ణాష్టమి వేడుకలో పాల్గొన్నారు. అనంతరం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్ర మంలో పాల్గొని , భక్తులకు కాసేపు ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.మదర్ తెరిసా గారి జన్మదిన సందర్భంగా 41 వ వార్డులో జనసేన పార్టీ అధ్యక్షులు ఆంథోనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గోకుల్ పార్క్ వద్ద శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. పూజ అనంత రం స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించా రు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ,భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన.. మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 26**

కె కోటపాడు మండలం, కింతాడ పంచాయతీ శివారు గొల్లలపాలెం గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు పెద్దలు ఆహ్వానం మేరకు కృష్ణుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఓమ్మి వెంకటరావు, గ్రామ పెద్దలు బొట్ట కోనారి, పీతల అప్పారావు, పిల్లల గంగునాయుడు, ఒమ్మి చెల్లి బాబు, బోరా శ్రీరామ్, జోగా అప్పారావు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంటను మర్యాదపూర్వకంగా కలిసిన నువ్వాడ సత్యవతి



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 26**

జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో వివిధ ప్రాంతాల్లో శ్రీ వినాయక నవరాత్రి మహోత్సవాల్లో సందర్భం గా ప్రధానమైన ఘట్టం రాట కార్యక్రమం జరిగింది, పలుచోట్ల ఈ రాట కార్యక్రమంలో సంఘాల నాయకుల కోరిక మేరకు విశాఖ కాపు తెలగ బలిజి అధ్యక్షులు పెద్దిరెడ్ల నానాజీ పాల్గొని శ్రీ వినాయక నవరాత్రి రాట పూజలో పాల్గొని అందరూ సుఖశాంతులతో ఉండాలని నానాజీ కోరుకున్నారు, అనంతరం విజయ నగరం తూర్పు కాపు,తెలగ బలిజి అధ్యక్షురా లు నువ్వాడ సత్యవతి మాజీ మంత్రివర్యులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ ని సోమవారం ఆయన నివాసంలో కలిసి దుస్సాల్వతో సన్మా. నించి, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఫోటోలు బహుకరించారు, కొన్నిచోట్ల ఎమ్మార్వో ఆఫీస్ లో తూర్పు కాపు సర్టిఫికెట్లు మంజూరు చేయ ట్లేదని గంటా కి వివరించారు,తక్షణమే స్పందిం చిన గంటా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కేజీహెచ్ లో చికిత్స పొంతుతున్న గిరిజన బాలలను పరామర్శిస్తున్న అసోషియేట్ ప్రొఫెసర్ డా. పసుపులేటి లక్ష్మణరావు

ప్రభుత్వ వసతి గృహాల్లోనే గిరిజన బాలలకు రక్షణ





**స్టాఫ్ రిపోర్టర్,గూడెంకొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 26**

ప్రవేట్ కంటే ప్రభుత్వ వసతి గృహాల్లోనే గిరిజన బాలలకు రక్షణ ఉంటుందని తల్లిదండ్రులు గుర్తించాలని ఆంధ్రా వైద్య కళాశాల అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు అన్నారు. అనకాపల్లి జిల్లా కైలాసపట్నంలో ఇటీవల విషాహారం తిని గిరిజన బాలలు మృతి చెందగా అస్వస్థతకు గురై విశాఖ కేజీహెచ్లో కోలుకుంటున్న మిగిలిన చిన్నారులను సోమవారం ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉన్నా అనాధశరణాలయంలో పిల్లలను ఉంచడం బాధాకరమన్నారు. అలాంటి అనాధశరణాలయంలో పిల్లలు చనిపోవడం కలచివేసింద న్నారు. గతంలో కంటే ప్రస్తుతం ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలు బాగున్నాయని పేర్కొన్నారు. గిరిజన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ కంటే ప్రభుత్వ బడుల్లో చేర్చాలన్నారు. ప్రభుత్వ బడులో చేరిన చాలా మంది గిరిజనులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని నేనూ ప్రభుత్వ బడుల్లోనే చదివానని గుర్తు చేశారు. ఏదైనా వ్యాధి సోకినా, అత్యవసర వైద్యం కావాలన్నా వెంటనే సమీప ఆస్పత్రుల్లో చేరితే ప్రయోజనం ఉంటుందని అందుకు ఈ ఘటనే ఉదాహరణ అన్నారు. అస్వస్థతకు గురైన బాలలు ఆస్పత్రుల్లో ఒక్కరూ చనిపోలేదన్నారు.ప్రస్తుతం కేజీహెచ్లో ఉన్న చిన్నారులు కోలుకుంటున్నారని పేర్కొన్నారు.వారికి మెరుగైన వైద్యం అందించిన సహచర వైద్యులు, ఎస్టీసెల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజం

హోం మంత్రిగా వంగలపూడి అనిత వైఫల్యం

వై యస్సార్.సీ.పీ మహిళా విభాగం అ=ధ్యక్షు రాలు కళ్యాణి ఫైర్

మా పార్టీపై, జగన్‌గారిపై విమర్శలే అనిత ఎజెండా -రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతి భద్రతలు

ఎక్కడిక్కడ హత్యలు, హత్యాయత్నాలు, దాడులు. -అయినా ఏనాడూ స్పందించని హోం మంత్రి అనిత

ముచ్చుమర్రిలో బాలిక కుటుంబాన్ని పరామర్శించ లేదు -అనితకు సన్మానాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేనే లేదు

మీడియా సమావేశంలో వరుదు కళ్యాణి స్పష్టీకరణ




**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 26 :**

హోం మంత్రిగా వంగలపూడి అనిత పూర్తిగా విఫలమయ్యారని, ఆమె ఒక అసమర్థ హోం మంత్రి అని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ధ్వజమెత్తారు. బాధ్యతల నిర్వహణలో విఫల మైన అనిత, తన హోదాను మర్చి అనుచిత విమర్శలు చేస్తూ, నిందలు వేస్తున్నారని, కనీస విజ్ఞత, గౌరవ మర్యాదలూ వదిలేశారని ఆమె ఆక్షేపించారు. రోజూ తమ పార్టీపై, జగన్‌గారిపై విమర్శలు చేయడమే అనిత ఎజెండాగా మారిందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎక్కడిక్కడ హత్యలు, హత్యాయత్నాలు, దాడులు, ఆస్తుల విధ్వంసం కొనసాగుతున్నా, హోం మంత్రి ఏనాడూ స్పందించలేదని, చివరకు ముచ్చుమర్రిలో అత్యాచారానికి గురై అదృశ్యమైన బాలిక కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని గుర్తు చేశారు. అనితకు సన్మానాలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేనే లేదని వరుదు కళ్యాణి తేల్చి చెప్పారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన బ్లాస్ట్‌పైనా హోం మంత్రి అబద్దాలు చెబుతున్నారన్న, వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఆ ఘటనలో బాధితులను ఆదుకోవడంలోనూ, కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో అగ్ని ప్రమాదం జరిగితే, హుటాహుటిన డీ.జీ.పీ, సీ.ఐ.డీ చీఫ్‌ను హెలికాప్టర్‌లో పంపిన విషయాన్ని గుర్తు చేసిన ఆమె.అచ్యుతాపురం సెజ్‌లో బ్లాస్ట్ తర్వాత, సహాయ చర్యల పర్యవేక్షణకు ఎవరినీ, ఎందుకు పంపలేదని నిలదీశారు. అంటే కాగితాలకు ఇచ్చిన విలువ, ఉత్తరాంధ్ర ప్రజలపై లేదా? అని సూటిగా ప్రశ్నించారు. జగన్ ని ఏకవచనంతో సంబోధిస్తూ.హోం మంత్రి చేస్తున్న విమర్శలు, సంస్కారహీనంగా చేస్తున్న వ్యాఖ్యలు.మహిళా లోకానికే సిగ్గుచేటు అని వరుదు కళ్యాణి అభివర్ణించారు. గతంలో ఏ మహిళా హోం మంత్రి కూడా అనిత మాదిరిగా, దిగజారి మాట్లాడలేదని గుర్తు చేశారు. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమైన అనిత, హోం మంత్రిగా బాధ్యత లు పూర్తిగా మర్చారని దుయ్యబట్టారు. చివరకు ఆమె సొంత జిల్లాలో ఒక బాలికపై అత్యాచారం జరిగితే, ఆమె చనిపోతే.. కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని.ఆ బాలిక మృతదేహం మార్చురీలో ఉన్నప్పుడు, ఆ కుటుంబ సభ్యులు కూడా అక్కడే ఉన్నప్పుడు,మరో ఊరిలో సన్మానం కోసం అక్కణ్నుంచే వెళ్లిన హోం మంత్రి.కనీసం వారిపైపు కన్నెత్తి కూడా చూడలేదని గుర్తు చేశారు.నాడు ఎల్జీ పాలి మర్స్ గ్యాస్ లీకేజ్ జరిగితే, అప్పటి సీఎం జగన్ రాలేదని హోం మంత్రి అనిత అబద్ధాలు చెబుతున్నారన్న ఎమ్మెల్సీ, కనీస వాస్తవాలు గుర్తించి మాట్లాడాలని చురకలం టించారు. తెల్లవారేసరికి మం త్రులతో సహా, ప్రభుత్వ యంత్రాంగమంతా అక్కడికి తరలి వెళ్లగా, మధ్యాహ్నానికే సీ.ఎం కూడా వచ్చారని, అప్పటి వరకు దేశంలో ఎక్కడా జరగని విధంగా, బాధితులకు ఏకంగా కోటి రూపాయల పరిహారం ఇప్పించారని, బాధితు ల్లో ప్రతి ఒక్కరిని ఆదుకున్నారని గుర్తు చేశారు. ఇకనైనా హోం మంత్రి బాధ్యతతో వ్యవహరించాలని, అనవసర విమర్శలు, నిందలు మానాలని, లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతా రని వరుదు కళ్యాణి స్పష్టం చేశారు.

## అంగరంగ వైభవముగా స్వామివారి నిత్య కల్యాణం






**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 26**

శ్రీ వరాహ లక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరజిల్లుతుంది. శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్యకల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి

సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ




**చింతపల్లి ఆగష్టు 26 పెన్ పవర్:**

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సర్వసభ్య సమావేశం ఈనెల 31 వ తారీఖున చింతపల్లిలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. మండల కార్యదర్శి పేట్ల పోతురాజు తో కలసి చింతపల్లి వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 31 వ తారీఖున ఉదయం 11 గంటలకు చింతపల్లిలో సమావేశం నిర్వహించనున్నట్లు సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని, జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## పీ.ఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాధిత కుటుంబాల కు పరిహారం

**మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు**


**సినర్జిన్ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు . రూ .1 కోటి జిల్లా కలెక్టర్**

**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 26**

అనకాపల్లి జిల్లాలోని పరవాడలోని సినర్జిన్ కంపెనీలో జరిగిన ప్రమాదం బాధితుల కుటుంబాలకు రూ.1 కోటి రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారు. సినర్జిన్ కంపెనీ ప్రమా దంలో ముగ్గురు మృతిచెందారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారం అందించనున్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇటీవల అచ్యుతాపురం సెజ్ లో ఎసెన్షియా, పరవాడలోని సినర్జిన్ కంపెనీలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆ రెండు ప్రమాదాల బాధితులను కూటమి ప్రభు త్వం ఆదుకుందని చెప్పారు. కానీ ఆ పరిశ్రమ ల్లోని కార్మికులు, సిబ్బందికి తాము అండగా నిలిచినా, వై.సీ.పీ నేతలు దుష్ప్రచారం చేస్తు న్నారని మండిపడ్డారు.సీ.ఎం చంద్రబాబు రంగంలోకి దిగి, విశాఖకు వెళ్లి బాధితులను పరామర్శించి అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కంపెనీలను ఆదేశించిన ట్లు చెప్పారు. హోం మంత్రిగా తాను ఈ రెండు ప్రమాద ఘటనల్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించినట్లు చెప్పారు.అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా కంపెనీలో గత వారం భారీ పేలుడు సంభవించిం ది. ఈ ప్రమాదంలో 17 మంది మృతిచెందగా, మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నా రు. మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు ఏ.పీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒక్కో మృ తుడి కుటుంబానికి రూ.1 కోటి పరిహారం ఇప్పిస్తామని ప్రకటించింది. వారి కుటుంబాలకు పరిహారం ఇస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని, ఎవరూ అధైర్యపడొద్దని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్నం భోజన విరామ సమయం కావడం తో తీవ్రత కొంతమేర తగ్గింది. ఈ ప్రమాదంపై ప్రధాని మోదీగ్ర్భాంతి వ్యక్తం చేశారు. మృతు ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు అందిస్తామని వెల్లడించారు. పీ.ఎం రిలీఫ్ ఫండ్ నుంచి బాధిత కుటుంబాలకు పరిహారం అందు తుందని అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

# చింతపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...

## ప్రత్యేక ఆకర్షణీయంగా కనిపించిన గోపి, గోపికలు.







**చింతపల్లిఆగష్టు 26 పెన్ పవర్ :-**

చింతపల్లి గ్రామంలో పలుచోట్ల ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ వేడుకలలో చిన్నారులు రకరకాల వేషధారణలో ఉదయం నుంచి సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం;వరకు ప్రత్యేక ఆకర్షణీయంగా గుడి ఆవరణలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు పలు ప్రదర్శనలు నిర్వహించారు. ఇలా నిర్వహించుకోవడం ఎంతో ఆనందకరంగా అదేవిధంగా చిన్నారులకు సాంప్రదాయాలు పట్ల అవగాహన వస్తుందని భావిస్తున్నారు. ఇదే రీతిలో ప్రతి ఏటా కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆ ప్రాంత ప్రజలు నిర్ణయించుకున్నారు. ఉదయం నుంచి జరిగిన కృష్ణాష్టమి సంబరాల్లో ప్రజలు ఘనంగా పూజలు నిర్వహించి, మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం జరుపుకొని తదుపరి ఉట్టి కొట్టే కార్యక్రమం, పంచాయతీ



సర్పంచ్ దురియా పుష్పలత, భర్త హేమంత్, వర్తక సంఘం అధ్యక్షులు పెద్దరెడ్ల బేతాళుడు,, హెచ్ డబ్ల్యు ఓ, పసుపులేటి వినాయక రావు, మరియు కృష్ణుడి సంఘం సభ్యులు, కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగించుకున్నారు.

## ఆర్మీ సెలెక్షన్‌కు వచ్చే గిరి యువతకు ఉచిత వసతి సౌకర్యం

### అరకు మాజీ ఎంపి జి మాధవి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 26:**

విశాఖ లో నిర్వహిస్తున్న అగ్ని వీర్ నియామక ప్రక్రియలో భాగంగా అరకు పార్లమెంట్ పరిధిలో నుంచి వచ్చే గిరి యువత కు విశాఖ లోనే ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు అరకు మాజీ ఎం పి జి. మాధవి తెలిపారు. ఈ మేరకు అరకు, పాడేరు, రంపచోడవరం, నుండి ఎవరైనా గిరిజన యువత విశాఖ వచ్చి పాల్గొనే వారికీ ఈ వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు మాజీ ఎం పి మాధవి తెలియజేసారు. ఇందుకోసం అవసరమైన వారు 8466007978, 9581279999నెంబర్ల కు ఫోన్ సంప్రదించవచ్చని ఆమె ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజుకు అభినందనల వెల్లువ





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్ట్ 26**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శాసనసభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజుకు వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా పాడేరులో సోమవారం ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజును అభినందనలతో ముంచెత్తారు. ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనుజా రాణి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, నియోజకవర్గంలోని జడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుకు సన్మానాలు చేసే అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన జీకే వీధి ఎంపీపీ, ఎంపీటీసీలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 26**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజును వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇటీవల రాష్ట్ర వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షునిగా నియమించినందుకు గాను గూడెం కొత్తవీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక ఎంపీటీసీలు, వైసిపి నాయకులతో కలసి పాడేరు వెళ్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, దుస్సాల్వా కప్పి ఘనంగా సన్మానించి ఎమ్మెల్యే కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి తో పాటు వైస్ ఎంపీపీ లోత దేవుడు,ఎంపీటీసీలు కే. ఈశ్వరమ్మ, కే.రాజులమ్మ,మొట్టడం సత్యనారాయణ,పోతురాజు కృష్ణమూర్తి, వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిబాబు, వైసిపి సీనియర్ నాయకులు శ్రీరాములు,నరేష్, కంకిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ధిక వ్యవస్థ - అమలు విధానం

### సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### ఆర్ధిక సదస్సును విజయవంతం చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖ సిటి, పెన్ పవర్, ఆగస్టు 26 :**

ఆర్ధిక వ్యవస్థ - అమలు విధానం పై 29 వ తేదీన జరగనున్న సదస్సు ను అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపా రు. గురువారం నొవాటెల్ లో జరగనున్న సద స్సు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, ఆర్డిఓ డి.హుస్సేన్ సాహెబ్ లతో కలిసి సోమ వారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు. హోట ల్లోని పరిస్థితులను గమనించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సుకు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు, ప్రతినిధులు, ఉన్నతాధికారులు విచ్చేస్తున్నందు న ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు ఉండరాదని అధికారులను ఆదేశించారు. అలాగే వారికి కేటా యించే వసతి, భోజనం, రవాణా సదుపాయా లు పక్కాగా ఉండాలని తెలిపారు.సదస్సు ముం దు రోజు నుంచి సదస్సు ముగిసే వరకు ఎక్కడా ఏ సమస్య తలెత్తకుండా చూడాలని చెప్పారు. జీ.వీ.ఎం.సీ, రెవెన్యూ, పోలీస్, ఈ.పీ.డీ.సీ.ఎల్, వైద్య తదితర విభాగాల అధికారులు సమన్వ యంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూ ర్ అశోక్, జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమా ర్, ఆర్డిఓ డి. హుస్సేన్ సాహెబ్ ఇతర అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు







**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 26 :**

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని నెల్లిపూడి, మొల్లేరు తదితర గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువకులు ఉట్టి కొట్టడం కోసం పోటీపడ్డారు. ఇళ్లల్లో పలువురు తమ చిన్న పిల్లలను శ్రీకృష్ణుడు, రాధా వేషాలతో అలంకరించికున్నారు .

# జోరు వాన సైతం లెక్కచేేయకుండా ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ లో అభ్యర్థులు







**విశాఖ సిటీ పెన్ పవర్ ఆగస్టు 26 :**

పోర్ట్ స్టేడియం లో సోమవారం తెల్లవారుజాము నుంచి జరగవలసిన ఆర్మీ ర్యాలీ భారీ వర్షా కారణంగా,సోమవారం తెల్లవారు జామున ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ స్థానిక ఆర్.కె. బీచ్ వద్ద ప్రారంభమయ్యింది. ర్యాలీ నిర్వహణకు పోర్టు స్టేడియంలో అన్ని ఏర్పాట్లూ చేసినప్పటికీ రాత్రి వర్షం కారణంగా ట్రాక్ అంతా తడిసిపోయింది. బురదగా ఉండి జారుతుందనే కారణంతో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచనతో అధికారులు ర్యాలీని బీచ్ రోడ్లో నిర్వహించారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా అభ్యర్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారు లు దానికి తగిన ఏర్పాట్లు చేశారు.

# మదర్ థెరిస్సా ఎంతో మహోన్నతమైన వ్యక్తి

## కనిగిరిలో ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు








**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 26**

మదర్ థెరిస్సా ఎంతో మహోన్నతమైన వ్యక్తి అని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఇస్కాన్ టెంపుల్ డైరెక్టర్ గుత్తి శ్రీధర్ అన్నారు. సోమవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఇస్కాన్ టెంపుల్ డైరెక్టర్ గుత్తి శ్రీధర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేసిన విశ్వమాత మదర్ థెరిస్సా అని, తన సేవలు ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తిని, పేదల కోసం తోటి వారికి సహాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగము చేసిన వ్యక్తి మదర్ థెరిస్సా అని వారు కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి అబ్దుల్ కలాం వైద్య బృందం, మదర్ సేవా సమితి సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు, మాజీ కో ఆప్షన్ నెంబర్ పీర్ల మస్తాన్ వలీ ఆర్థిక సహకారంతో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేలో పనిచేసే నర్సులకు, మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన డస్ట్ బిన్స్ పంపిణీ చేసినారు. మదర్ థెరిస్సా జయంతి వేడుకలు మదర్ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు యస్ఎన్ రసూల్, అరుణోదర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, దాసరి మురళి, ఈర్ల విజయరామ రాజు, చెరుకూరి చిన్న కాశయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శీను, గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు, పి నవకుమార్, పాతకోట రవి, ఉప్పుటూరి గురుస్వామి, షేక్ అబ్దుల్ సమద్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీకృష్ణ దేవస్థానంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ రాధాకృష్ణుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన వేద పండితులు విరపు కుమారస్వామి వేదమంత్రాలతో ఘనంగా పూజలు జరిపారు. పూజానంతరం శ్రీకృష్ణ దేవస్థానం నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ చెనికల న్నికల పెదమాల కొండయ్య , చెనికల మాల కొండయ్య (పెద్దాయన) పెదవెంగయ్య, వెంగళరావు, నాగయ్య, మల్లికార్జున, బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ చెనికల నాగేశ్వరరావు, చినమాల కొండయ్య, నాయుడు, చంద్రయ్య, గాగయ్య, నాగేశ్వరరావు, మిరియం గురవయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, నోరు బోయిన గిడ్డయ్య యాదవ్ , దారపనేని రాజేంద్రప్రసాద్ , నాగినేని రమేష్ బాబు, గడుపూటి వెంకటేశ్వర్లు, చెనికల మల్లికార్జున (బెంగళూరు) మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, మానం వెంగయ్య, చెనికల నాగరాజు, నాగార్జున, వెంకటేశ్వరరావు (బచ్చ) బైరెడ్డిని, దారపనేని ని దుశ్శాలవలతో సన్మానించి పూలదండలతో సత్కరించి, శ్రీకృష్ణ చిత్రపటాన్ని అందజేశారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని చెనికల మాలకొండయ్య, రమాదేవి దంపతులు ఏర్పాటు చేశారు. ఊరేగింపు బండి డెకరేషన్ నల్లగొర్ల పెద ఓబయ్య అండ్ బ్రదర్స్, భజన కార్యక్రమం బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్, నాగరాజు, డీజే బండి ని చెనికల ప్రసాద్ ఏర్పాటు చేశారు. చెనికల వారి కుటుంబల సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, బొడ్డు వారి కుటుంబ సభ్యులు ఏర్పాట్లను ఆద్యాంతం పరిశీలించారు.

## శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం కళాశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు






**కావలి పెన్ పవర్ ఆగస్ట్ 26**

కావలి పట్టణంలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం కళాశాలలో సోమవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను ప్రిన్సిపల్ బత్తిన అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యతో పాటు మానసికఉల్లాసాన్ని ఒత్తిడి లేని అనుకరణతో కూడిన విద్యను అందించేందుకు ప్రిన్సిపల్ అయ్యల రెడ్డి నిరంతరం వారు చేయుచున్న కృషి మరియు వారిమీద శ్రద్ధ చూపుతూ, మనసులో హత్తుకునే అంశాలు చిన్నవయసునుండే పిల్లల్లో చూడాలిఅ అదృష్టంఒక్క శ్రీ సాయికళాశాల ప్రాంగణంలోనే విద్యార్థిని విద్యార్థులకు ఉంటుంది. ఉపాధ్యాయులకు శిక్షణ మరియు మోటివేషన్చేస్తూ విద్యార్థులకు ఉపయోగపడేలా ప్రాక్టికల్ గా కార్యక్రమాలు నిర్వహిస్తూ, చుక్కానిలా ముందుచూపుతో విద్యను అందించడంలో కరస్పాండెంట్ కు సాటిలేదు అనుటలో సందేహం లేదు. చక్కని శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులను చూచి వారి తల్లిదండ్రులు పొందిన ఆనందానికి అవధులు లేవు అనేదానికి ఈ కళాశాల లోనే నిర్వహించిన కార్యక్రమాలే నిదర్శనమని తెలిపారు.పిల్లల మనసును ప్రశాంతంగా సామాజిక వికాసానికి ,అలసట లేని విద్యకు ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నపిల్లలను, విద్యార్థులకు అధ్యాపకులే చక్కటి శ్రీకృష్ణరూపం అలంకరణ చేసి వారినిసంతోష పరిచారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన సిబ్బందికి కరస్పాండెంట్ అయ్యలరెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## సిఎం చంద్రబాబు పేరిట గురవారెడ్డి ప్రత్యేక పూజలు

**పెన్ పవర్ - శ్రీకాళహస్తి,ఆగష్టు 26**

కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయము నందు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవా రెడ్డి, నాయకులు శ్రీకృష్ణుని దర్శించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు మునిరాజా యాదవ్ ధర్మ యాదవ్ పూజారులు రెడ్డివారి గురువారెడ్డిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవా రెడ్డితో పాటు ఏర్పేడు మండలం సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ, పార్లమెంటు యువత అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, పార్టీ నాయకులు సోమశేఖర్ యాదవ్, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు




**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 26**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం నందు మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతాయని సాధన మండలి అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం గం 9 లకు తిరుమల-తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సహకారంతో "గోపూజ" కార్యక్రమం,గం 10 లకు జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మకు పురుష సూక్తులతో అభిషేకాలు, అనంతరం నారాయణోపనిషత్తు, శ్రీకృష్ణ చాలీసా, మధురాష్టకము, పారాయణ నిర్వహించబడతాయన్నారు.గం 11 లకు తిరుమల-తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సహకారంతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు.గం 12 లకు "ఉట్టి"మహోత్సవం, అనంతరం కోలాటం నిర్వహించడం జరుగుతుందని అరుణ కుమారి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఆమె కోరారు.

## పొదిలి సీఐను కలసిన బెల్లంకొండ శ్రీనివాసరావు

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన టీ వెంకటేశ్వర్లు సోమవారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు సి ఐ వెంకటేశ్వర్లు ను కలసిన వారిలో బెల్లంకొండ శ్రీనివాసరావు తో పాటు స్థానిక వీరిశెట్టి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, అకాడమిక్ డైరెక్టర్ వి కృష్ణంరాజు, మండల దేశం నాయకులు కే రవికుమార్ రెడ్డి, జనసేన నాయకులు భార్గవ్ నాయుడు తదితరులు ఉన్నారు.



## పొదిలి సీఐను కలసిన వరికుంట్ల అనిల్




**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లు ను సోమవారం నాడు తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు ను అనిల్ శాలువాతో సత్కరించి, తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సై రవీందర్ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 26**

బేస్తవారిపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవీంద్ర రెడ్డి నాయకులు సోమవారం కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు సైదులు (కాసిం పీరా) టిడిపి సీనియర్ నాయకుడు జేబీకే పురం ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, బేస్తవారిపేట టిడిపి సీనియర్ నాయకుడుసత్తేలీ కృష్ణ యాదవ్, పెద్దఓబీనేనిపల్లి టిడిపి నాయకులు వెన్నా కృష్ణారెడ్డి,ముప్పూరి రాము కస్టర్ ఇంచార్జి, ఎస్కె ఖాదర్ బాషా మండల ఉపాధ్యాయ అధ్యక్షుడు,టిడిపి యువ నాయకుడు దూదేకుల నాగూర్. మాజీ వార్డ్ నెంబర్ అమృత రాజు మరియు రమేష్ , బేస్తవారిపేట 7 వ వార్డ్ మెంబర్ దూదేకుల శివ తదితులు పాల్గొన్నారు.

## బేస్తవారిపేటలో స్టేట్ హైవే సిబ్బంది నిర్లక్ష్యం..!!

### యువకుడికి తీవ్ర గాయాలు ఒంగోలుకు తరలింపు



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 26**

బెస్తవారిపేట పట్టణంలో అనంతపూర్ టు అమరావతి నేషనల్ హైవే 544 ఈ రోడ్డులో సోమవారం తెల్లవారుజామున ఒక యువకుడు బైక్ పై నుండి కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. నేషనల్ హైవే సిబ్బందిగత రెండు రోజుల క్రిందట పాత వెంకటేశ్వర సినిమా హాల్ వద్ద నుండి ఫ్లైఓవర్ వరకు చిన్న చిన్న చిప్స్ రోడ్డుపై వేయడంతో ట్రైలర్స్ కాలనీకి చెందిన షేక్ సుభాని అనే వ్యక్తి బేస్తవారిపేట బస్టాండ్ వద్ద రోడ్డుపై చిప్స్ ఉండటంతో బైకు అదుపుతప్పి పక్కన ఉన్న ఇనుప గ్రిల్స్ కు బలంగా ఢీ కొన్నాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు వెంటనే స్పందించి 108 లో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆ యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు లోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.ఈ ప్రమాదానికి కారణము నేషనల్ హైవే వారు రోడ్డుపై చిప్స్ వేయటం వలననే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలియజేశారు.ఇప్పటికైనా స్టేట్ హైవే సిబ్బందిస్పందించి రోడ్డుపై ఉన్న చిప్స్ తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శివయ్య సేవలో తెలంగాణ దేవదాయశాఖ కమిషనరు



**పెన్ పవర్ - శ్రీకాళహస్తి,ఆగష్టు 26**

శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరస్వామిని సోమవారం తెలంగాణ రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ కమిషనరు హనుమంతరావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

## ప్రపంచ కారుణ్యమూర్తి మదర్ థెరిస్సా



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

కందుకూరు షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడుతూ భారతరత్న మదర్ థెరిస్సా ప్రపంచ కారుణ్యమూర్తి అన్నారు, పేద ప్రజలకు ప్రేమ తత్వాన్ని అందించిన త్యాగశీలి అన్నారు, ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని చాటిచెప్పిన గొప్ప మహిళామణి అన్నారు. 18 సంవత్సరాల వయసులోనే ఇల్లు వదిలి సిస్టర్స్ ఆఫ్ చారిటీ అనే ప్రచారకుల సంఘంలో చేరి అనేక సేవలను అందించడం జరిగిందని తెలిపారు. అటువంటి కారుణ్యమూర్తి ప్రపంచంలోనే అరుదు అని రహీం తెలిపారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నయీమ్ భాష, కరిముల్లా, బషీర్, రసూల్, డాక్టర్ రాయ్, మస్తాన్, పాల్గొన్నారు.

## కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్ర నియమకం



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్రను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి జాతీయ అధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నియామక పత్రాన్ని ఆయన దారం రాఘవేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్టణ , ప్రకాశం జిల్లాలోని కాపు కులస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కాపు కులస్తులను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవాసమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన దారం రాఘవేంద్రకు బండారు నరసింహారావు, శెట్టి కొండయ్య , గోకరాజు హరికృష్ణ, ఏకాంబరం విశ్వనాధ్, గోకరాజు కొండయ్య దారం మహేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం



**కందుకూరు పెన్ పవర్,ఆగస్టు 26**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ కార్యాలయం లో బాజపా సభ్యత్వనమోదు కార్యక్రమం పై కార్యశాల (వర్క్షాప్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు నెల తేదీతో సభ్యత్వ గడువు ముగిసినందున సెప్టెంబర్ నెల ఒకటవ తేదీ నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నడ్డా నుండి తీసుకొనుట ద్వారా అగునని, పట్టణంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని సభ్యత్వ నమోదు వేగవంతంగా చేయాలని కోరారు. పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వర ప్రసాద రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళి క్రిష్ణ నాయుడు కావలి కందుకూరు నియోజకవర్గ ఈ కార్యక్రమబాద్యులు బెల్లంకొండ మాల్యాద్రి నాయుడు, నియోజకవర్గసమన్వయ కర్త గట్టమనేని హరిబాబు, సహ కన్వీనర్ జొన్నాదుల సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, ప్రధాన కార్యదర్శి చుండి మురళిధర్, ఉపాధ్యక్షలు మాల్యాద్రి నాయుడు, బొర్రా కోటేశ్వరరావు, యస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాధం వైకుంఠం, యస్. సి. మోర్చా నాయకులు జి. మొజెస్, మైనార్టీ మోర్చా నాయకులు సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, తానికొండ కోటయ్య, న్యాయవాది మద్దాలి అయ్యప్ప, కోశాధికారి చిన్ని పాండు రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఐ భీమా నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

పట్టణములోని పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ కార్యాలయం వద్ద సోమవారం సీఐ భీమా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు . ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ ను టిడిపి ముస్లిం నాయకులు హాజీ గౌస్ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రఫీ కోడిగుంపల నాయిబ్ రసూల్, ఎస్.కె చిన్న హజరత్, మాచర్ల రెహ్మాన్, అస్లీమ్, పట్టు మస్తాన్, సందాని, మొబీనా మౌలాలి, టిడిపి ముస్లిం సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ విశిష్ట సేవ పురస్కారం అందుకున్న బుచ్చేశ్వరావు..







**ఒంగోలు,పెన్ పవర్,ఆగస్టు,26**

సామాజిక సేవా రంగంలో బుచ్చె స్వరావు సేవలు ప్రశంసనీయమని ఏషియన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మన్నే మానస అన్నారు.లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన జాతీయ పురస్కార వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలని అప్పుడే మంచి సమాజం తయారవుతుంది అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఇటీవల కాలంలో వైరల్ ఫీవర్లు ఎక్కువగా ఉన్నాయని అన్నరు.ప్రతి ఒక్కరూ మంచి నడవడిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే ఎటువంటి రోగాలు రావని అన్నారు. ఇటువంటి భరతనాట్య కళాకారులకు మరియు సామాజిక సేవా రంగంలో పనిచేస్తున్న వారిని ఒకే వేదికపై తీసుకురావడంలో బుచ్చేశ్వరావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉన్నప్పుడే మంచి సమాజం తయారవుతుందని అన్నారు.తల్లిదండ్రులు పిల్లలను బాధ్యతగా పెంచాలని అప్పుడే వారికి చక్కటి సంస్కారం వస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేసే వ్యక్తులను వారి యొక్క విధానాలను స్ఫూర్తిగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.బుచ్చిస్వరరావు సమాజ సేవలో చేస్తున్న వ్యక్తులను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా జాతీయ పురస్కారాల వేడుకలు ఎంతో అద్భుతంగా నిర్వహిస్తారని అన్నారు.మాకు వాటితో ఆత్మీయ అనుబంధం వుంటుందని అన్నారు.ఈ కార్యక్రమానికి నన్ను గౌరవంగా పిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షులు జడ సురేష్ బాబు మాట్లాడుతూ చిన్నారుల ప్రోత్సహించటం అనేది చాలా గొప్ప విషయమని అటువంటి వారిని గుర్తించి వారికి అవార్డులు ఇస్తున్న ఘనత బుచ్చిస్వర రావు కి దక్కిందని అన్నారు.నలుగురు ముఖ్యమంత్రి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చేస్తున్న కార్యక్రమాలు ఎందరుకు స్ఫూర్తిదాయకమని అన్నారు.మంచితనం విలువలతో పాటు ఎదుటివారిని గౌరవించే గుణం కలిగిన బుచ్చిస్వర రావు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.తాసిల్దార్ పీ మధుసూదన్ రావు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను. గౌరవిస్తూ చిన్నారులు ప్రోత్సహించడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు.సమాజ సేవ చేస్తున్న వారిని ప్రోత్సహించటం చాలా అభినందనీయమని కొనియాదారు. బుచ్చి స్వర రావు. చాలా కాలం నుండి వివిధ సేవా కార్యక్రమాలు నిరుద్యోగంగా కొనసాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని వారితో తనకు ఆత్మీయ అనుబందం ఉన్నదని అన్నారు.సమాజ సేవ అనేది ఒక బాధ్యతతో కూడుకున్న పని అని అటువంటి వారిని గుర్తించి ఒకే వేదికపై తీసుకువచ్చి వారిని ప్రోత్సహిస్తున్న విధానం అభినందనీయము అన్నారు.అనంతరం బుచ్చేశ్వరావును పూల మాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ మన్నే మానస, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చేపల వంశీకృష్ణ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారకనాథ్, లెక్చరర్ లక్ష్మి గాయత్రి, నాట్య గురువు డాక్టర్ కళ్లెం శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టు నాసిర్,గణపాటి శ్రీమధు,మురళీకృష్ణ,దోస్తీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ మహబూబ్,ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి, సామాజికవేత్త అల్లూరి రవికిరణ్, మరియు బెజగం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కనిగిరి ఆర్సీఇన్చార్జి, పెన్ పవర్, ఆగస్టు 26**

పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో భక్తులు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం గణపతి పూజ, పురుష సూక్త సహిత అభిషేకం, సహస్రనామార్చన, భక్తులు తెచ్చిన 108 నైవేద్యములను స్వామివారికి ఆరగింపు తదితర సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమంలో డా. ఎస్ సుబ్బారెడ్డి, గుత్తి శ్రీధర్ దంపతులు పాల్గొని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము, చిన్నపిల్లల గోపిక, శ్రీకృష్ణుల వేషధారణ, పిల్లలకు వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు.

మహిళా భక్తులు స్వామివారి సమక్షంలో కోలాట భజనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఈర్ల గురవయ్య, మండల వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండ రాయుడు, రామనబోయిన శ్రీనివాసులు, కనమరల కృష్ణారెడ్డి, అరుణోదర్, శ్రీ సాయి మహిళా సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.



## పొదిలి ఎస్ఐను కలసిన మానవ హక్కుల సంఘం సభ్యులు




**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వివేమనను సోమవారం నాడు మానవ హక్కులు, మరియు అవినీతి నిరోధక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమనను శాలువాతో సత్కరించి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఎస్ ఐ వేమనను కలసిన వారిలో మానవ హక్కుల సంఘం నాయకులు గౌరీ పేరు కిషోర్ కుమార్, మహిళా విభాగపు నాయకురాలు వై కిరణ్మయి, సభ్యులు ఎన్ బాలస్వామి, ఎస్ మధు కుమార్, ఎం నవీన్ కుమార్, కే రాజేష్ తదితరులు ఉన్నారు

## పేకాట శిబిరం పై దాడి.... 14 మంది అరెస్ట్

**వేటపాలెం,పెన్ పవర్ ,ఆగస్టు 26**


వేటపాలెం మండలంలోని కటారిపాలెం శివార్లలో పేకాట ఆడుతున్న 14 మందిని ఎస్ఐ వెంకటేశ్వర్లు సోమవారం పట్టుకున్నారు.వారి నుండి 11100 రూపాయల నగదును స్వాధీనపరుచుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మండల పరిధిలో ఎవరూ పేకాట,కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలు నిర్వహించరాదన్నారు. పోలీసు బృందాలు నిఘా పెట్టి నిరంతరం దాడులు చేస్తాయని కూడా ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.




## డ్రైవర్లు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి: ఎస్సై వెలగా మహేష్

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 24**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్లకు స్థానిక ఎస్సై వెలగా మహేష్ సోమవారం నాడు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవరు బాధ్యతాయుతంగా పనిచేయాలని అదేవిధంగా యూనిఫామ్ ను తప్పనిసరిగా ధరించాలని తమ యొక్క వాహనాలకు ఇన్సూరెన్స్ మరియు సంబంధిత పేపర్లన్నీ సరిగా ఉండాలని ఆ విధంగా లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు తమ యొక్క వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకున్న ఎడల చర్యలు తీసుకోబడునని తెలిపారు. ప్రతి ఒక్క డ్రైవర్ విధిగా తమ యొక్క కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని బాధ్యతలు నిర్వహించాలని కనుక అభద్రత చర్యలుజరిగినఎడల వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వారిని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ నందు స్థానిక ఆటో డ్రైవర్లు కార్ డ్రైవర్లు లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




# గ్రావెల్‌తో కాల్వ పూడ్చివేత నీటిపారుదలకు అడ్డంకిగా మారిన ఆక్రమణ







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 26**

గ్రావెల్ తో నీటిపారుదల కాలువ పూడ్చి వేయడంతో నీటిపారుదలకు అడ్డంకిగా మారిందని రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు సోమవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన యర్రం పాపయ్య, యర్రం సుబ్బారావు లకు పిత్రార్జితంగా వచ్చిన తమభూమి కాకుటూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నట్లు తెలిపారు. బస్టాండ్ కు ఎదురు రోడ్డుకు ఉత్తరం వైపు ఇద్దరికీ కలిపి 6.65 సెంట్లు భూమి ఉన్నట్లు తెలిపారు. సర్వేనెంబర్ 69/2,70/6,70/4,69/1,74/16లలో మొత్తం 6.65 సెంట్లు ఉన్నట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా నిర్మిస్తున్న 167/బి నేషనల్ హైవే మా పొలం కు తూర్పు వైపు ఉన్న వ్యక్తులు వారి పొలంలో ప్రహరీ గోడ నిర్మించి రోడ్డు పక్కన నీరు వెళ్లే వరవ లేకుండా పూడ్చి వేశారని అన్నారు. రోడ్డు పక్కన ఇన్ని సంవత్సరాలుగా ఉన్న పురాతన వరవను ఆక్రమించి పూడ్చి వేశారని అన్నారు. అందుచేత మా పొలంలో నీరు తూర్పు వైపుకు వెళ్లడం లేదని అన్నారు. దయచేసి అక్రమంగా పూడ్చివేసిన వరవను మరల పునరుద్ధరించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

# విశ్వమాత.... మదర్ థెరిసా

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 26**

పేదల పాలిటి పెన్నిధి, అభాగ్యుల పాలిట ఆశాజ్యోతి. దీనజనులకు దయామయి. కష్టాల్లో ఉన్న వారికి కరుణామూర్తి. సర్వజనులకు సేవా మూర్తి... "మదర్ తెరిస్సా".. అత్యంత ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న, శాంతి దూత మదర్ తెరిస్సా కష్టాల్లో ఉన్న వారిని వెతికి సహాయం చేసిన "విశ్వమాత". "మదర్ తెరిసా" చేసిన సేవలు హద్దులు, సరిహద్దులు, ఖండాలు దాటి 71 దేశాల్లో ఆమె ఆశ్రమాలు, ఆసుపత్రులు, బడులు ఉన్నాయి. ప్రపంచంలో ఎవరికీ దక్కని పేరు ఆమెకు దక్కింది. " ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న. పేదలు నాకు దేముడిచ్చిన వరాలు" అంటూ జాతిని మేల్కొల్పిన మన మదర్ థెరీసా... మాసిడోనియాలోని ఓ ఆల్బేనియన్ సంతతికి చెందిన కుటుంబంలో గోన్హా బోజాక్షువు అనే పేరుతో ఆగస్టు 26వ తేదీ 1910వ సంవత్సరంలో జన్మించారని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ప్ స్వరూప రెడ్డి పేర్కొన్నారు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వరూప రెడ్డి ."మదర్ థెరిసా" జీవిత విశేషాలను వివరించారు. ఆగ్నస్‌కు 8 సంవత్సరాల వయసున్నప్పుడు ఆమె తండ్రి నికోలా గోక్షా బోజాక్షువు వ్యాధికి గురై మరణించారని. ఆయన మరణం తరువాత రోమన్ కాథలిక్‌గా పెరిగిన ఆమె, అప్పట్లోనే మిషనరీలపై ఇష్టం పెంచుకున్నారన్నారు. 12 సంవత్సరాల వయసులోనే మిషనరీలలో చేరాలని ఆమె నిర్ణయించుకున్నారని. అయితే అప్పుడు కుదరక పద్దెనిమిదేళ్ల ప్రాయంలో ఇల్లు వదలి సిస్టర్స్ ఆఫ్ లోరెటొలో మిషనరీగా చేరారన్నారు. ఆటుపై ఏనాడు కూడా ఆగ్నస్ తన కుటుంబ సభ్యులను చూడలేదు. ముందుగా ఆగ్నస్ ఐర్లాండ్ దేశంలోని రాత్‌ఫార్న్‌హామ్‌లో ఉన్న లోరెటో అబ్బేలో ఇంగ్లీషు భాష నేర్చుకునేందుకు వెళ్లారు.



ఆ తరువాత 1929లో భారతదేశానికి వచ్చిన ఆమె హిమాలయాల దగ్గర్లోని డార్జిలింగ్‌లో తన మిషనరీ జీవితాన్ని ప్రారంభించారని. 1931 మే 24న సన్యాస జీవితాన్ని ప్రారంభించిన ఆగ్నస్... తన పేరును థెరీసాగా మార్చుకున్నారన్నారు. ఆపై 1937, మే 14న పూర్తిగా సన్యాస జీవితానికి అంకితమయ్యారని. ఈ సమయంలో తూర్పు కలకత్తాలోని "లోరెటొ కాన్వెంట్ స్కూల్"లో ఉపాధ్యాయినిగా పనిచేసిన థెరిస్సా.. ఆ వృత్తిలో సంతోషాన్ని పొందినప్పటికీ, చుట్టుప్రక్కల ప్రబలి ఉన్న పేదరికాన్ని చూసి చలించిపోయేవారని. అక్కడి మురికి వాడల్లో పేద ప్రజల బ్రతుకు జీవనం చూసి చలించిపోయి 1946లో స్కూలును వదలి పేదలకు సేవ చేసేందుకు ప్రభుత్వం నుంచి అంగీకారం పొందారన్నారు. ఎలాంటి నిధులు లేకుండా తొలిసారిగా భారత్‌లో అనాథ పిల్లలకు ఓపెన్ ఎయిర్ స్కూల్‌ను ప్రారంభించారని. అనతి కాలంలోనే ఆమె సేవానిరతిని గుర్తించిన వాలంటీర్లు మదర్‌కు సాయంగా ఆ స్కూల్‌లో చేరారు. అప్పుడే ఆర్ధికపరమైన సాయం కూడా ఆమెకు అందడం మొదలయ్యిందన్నారు. దీంతో మదర్ మరికాస్త ముందుకెళ్లి అక్టోబర్ 7, 1950లో మిషనరీస్ ఆఫ్ ఛారిటీ అనే సంస్థను స్థాపించారని అనాథలకు ప్రేమ కరుణ.. వాత్సల్యాన్ని పంచడమే లక్ష్యంగా ప్రారంభమైన మిషనరీష్ ఆఫ్ ఛారిటీ ఇంతింతై వటుడింతై అన్నట్లు దేశదేశాలకు పాకిందన్నారు. వృద్ధులకోసం... కుష్టువ్యాధిగ్రస్తుల కోసం, పేద రోగులకు వైద్య సాయం వంటి ఎన్నో ఎన్నెన్నో పథకాలను ఆమె ఆవిష్కరించారన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ ప్రస్తుతం ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, ఇటలీ, గ్రేట్ బ్రిటన్, ఐర్లాండ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా తదితర దేశాల్లో అమలు అవుతున్నాయనిపేర్కొన్నారు. మదర్ కు 1971లో 23వ పోప్ జాన్ శాంతి అవార్డు.. అనంతరం అంతర్జాతీయ శాంతి స్థాపనకై కృషి చేసినందుకు 1972లో నెహ్రూ పురస్కారం, 1979లో బాల్జాన్ అవార్డులు మదర్‌కు వచ్చాయని. ఇప్పటికి ప్రపంచవ్యాప్తంగా 87 దేశాల్లో మిషనరీస్ ఆఫ్ ఛారిటీ తరపున అనేక వేల మంది సేవలందిస్తున్నారంటే మదర్ మాటలు, ఆమె చూపిన బాట ఎంతమందిని ప్రభావితం చేశాయో అవగతమవుతుందన్నారు. 1983 లో తొలిసారిగా గుండెపోటుకు గురైన మదర్ 1989లో శస్త్రచికిత్స చేయించుకోవలసి వచ్చిందని. ఆ తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉండడంతో చివరికి 1997లో సెప్టెంబర్ 5న తనువు చాలించారన్నారు. "దేవుడు ఇప్పటికీ ప్రపంచాన్ని ప్రేమిస్తున్నాడు. ఆయన మిమ్మల్ని, నన్ను కూడా అలాగే పంపించాడు. ఆయనకు పేదలంటే జాలి, ప్రేమ ఎక్కువగా ఉన్నాయ"ని తరచుగా చెప్పే మదర్.. ఈ రకంగా దేవుడి వద్దకే శాశ్వతంగా వెళ్లిపోయారన్నారు. కడుపుతెంచుకు పుట్టకపోయినా విశ్వమానవాళిని సొంత బిడ్డల్లాగా చూసిన ఆ మాతృమూర్తికి పేద ప్రజలమీద ఎంతో అభిమానం అందుకే... మదర్ థెరిస్సా గురించి చదువుతున్నప్పుడు, తెలుసుకుంటున్నప్పుడు.. అందరి హృదయాలు ద్రవిస్తాయని. జీవితం అంతా దీనుల సేవకే అంకితం చేసిన ఆ మహనీయురాలంతటి వ్యక్తిని ఇకముందు చూడలేమేమో అనిపిస్తుంటుందన్నారు. "ప్రతి మనిషికి ప్రేమను పంచాలి సేవకన్నా జీవితానికి మరో అర్థం లేదు" అనే సంకల్పం అనే ఆశయం చాలా గొప్పదన్నారు.

## సర్పంచులతో సమావేశం ఏర్పాటు చేసిన సిఐ భీమ్ నాయక్





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు సోమవారం సీఐగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన రామనాయక్ పలు గ్రామాల సర్పంచుల తోటి సమావేశం నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల సర్పంచ్లు మర్యాదపూర్వకంగా సీఐ భీమ్ నాయక్ ను కలిశారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచుల సమావేశంలో సిఐ భీమ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలోని శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకునే చర్యలకు సర్పంచులు పూర్తి సహకారం అందించాలని అదేవిధంగా కొత్త వ్యక్తులు సంచలనపై అనుమానం వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సీఐ భీమ్ నాయక్ కోరారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని సర్పంచులు , ఏఎస్ఐ ముల్లా , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఐ భీమ్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు




**పెన్ పవర్ పామూరు ఆగస్టు 26**

పట్టణములోని పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ కార్యాలయం వద్ద సోమవారం సీఐ భీమ్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ముస్లిం నాయకులు . ఈ సందర్భంగా సీఐ భీమ్ నాయక్ ను టిడిపి ముస్లిం నాయకులు హాజీ గౌస్ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రఫీ కోడిగుంపల నాయిబ్ రసూల్, ఎస్.కె చిన్న హజరత్, మాచర్ల రెహ్మాన్, అస్లీమ్, పట్టు మస్తాన్, సందాని, మొబీనా మౌలాలి, టిడిపి ముస్లిం సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి గల్లా రీ ఎంట్రీ

**పెన్ పవర్ - తిరుపతి బ్యూరో, ఆగస్టు 26**

తొందరపాటు నిర్ణయాలకు ఒక్కోసారి భారీ మూల్యం చెల్లించుకోవాల్సివస్తుంది. గుంటూరు మాజీ ఎంపీ, అమర్ రాజా సంస్థల యజమాని గల్లా జయదేవ్ అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. ఆవేశంలో గత ఎన్నికల్లో రాజకీయాల నుంచి వైదొలిగిన ఆయన ఇప్పుడు టీడీపీ దశ తిరగడంతో తన భవిష్యత్తుకు తానే అడ్డుగోడ అయినట్లు బాధపడుతున్నారు. చేసేది లేక మళ్లీ తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. రాజకీయాలకు తాత్కాలిక విరామం ప్రకటించకుండా ఉండే ఇప్పుడు ఎన్డీయే కూటమిలో ఆయన కీ రోల్‌లో ఉండేవారు. చంద్రబాబు చెప్పినట్లు గుంటూరు ఎంపీగా మూడోసారి పోటీ చేస్తే కేంద్ర మంత్రి అయ్యేవారు. రామ్మోహన్‌నాయుడికి కేంద్ర మంత్రివర్గంలో కీలక స్థానం రావడానికి జయదేవ్ పోటీలో లేకపోవడమే కారణం. జగన్ రాజకీయ ప్రత్యర్థులను వేటాడే క్రమంలో జయదేవ్‌ను టార్గెట్ చేశారు. అది తట్టుకోలేక ఎప్పుడూ ఇలాగే ఉంటుందనే భయంతో జయదేవ్ గత ఎన్నికలకు ముందు రాజకీయాలకు దూరమయ్యారు. ఎన్డీయేకి గెలుపు అవకాశాలున్నాయని తెలిసినా ఒకవేళ మళ్లీ జగన్ వస్తే ఇబ్బంది పడతామనే ఉద్దేశంతో పక్కకు తప్పుకున్నారు. జయదేవ్ కాదనడం వల్లే గుంటూరు ఎంపీ సీటును పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఇచ్చారు. ఆయన ఇప్పుడు కేంద్ర మంత్రి అయ్యారు. ఇదంతా చూసి తాను ఎంత తప్పు చేశానో అని జయదేవ్ తెగ బాధపడుతున్నారు. అయిందేదో అయింది మళ్లీ తనకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబును కోరుతున్నారు. త్వరలో ఆయన మళ్లీ టీడీపీలోకి పునఃప్రవేశించనున్నారు.

**ఇదీ చంద్రబాబు ఆఫర్ ...:** ఏపీలో ఎన్డీయే గెలుపు తర్వాత రాజకీయాల్లో లేకపోయినా తత్వం బోధపడి చంద్రబాబుకు దగ్గరగానే మసిలారు జయదేవ్. చంద్రబాబు ఢిల్లీలో వెళ్లినప్పుడల్లా జయదేవ్ నివాసంలోనే ఉండేవారు. జయదేవ్ పరిస్థితిని గమనించిన చంద్రబాబు మళ్లీ పార్టీలోకి రమ్మని సూచించారు. ప్రస్తుతానికి ఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా నియమిస్తానని చెప్పినట్లు సమాచారం అందుతోంది. అయితే



రాజకీయ కుటుంబానికి చెందిన గల్లా జయదేవ్‌కు తన సొంత ప్రాంతం చిత్తూరు జిల్లాలో మంచి పట్టు ఉంది. రెండు సార్లు ఎంపీగా పని చేసిన గుంటూరులోనూ మంచి పలుకుబడి, పరపతి ఉన్నాయి. పార్టీలోనూ అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్ వద్ద గుర్తింపు ఉండటం వల్ల మళ్లీ కీలక పాత్ర పోషించాలని భావిస్తున్నారు. అయితే ఢిల్లీ పదవికి పరిమితమైతే గ్రౌండ్ లెవెల్‌లో ప్రజలకు దూరమయ్యే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. ఢిల్లీ పోస్టు తీసుకోవాలా? వద్దా? అని తర్జనభర్జన పడుతున్నారు.

**రాజ్యసభపై ఆశలు ..:** రాజ్యసభకు వెళితే మళ్లీ కీ రోల్‌లోకి రావచ్చని ఆయన భావిస్తున్నారు. అందుకే ఎన్డీయే కూటమి తరపున రాజ్యసభ సభ్యుడిగా తనకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబును కోరారు. రాజ్యసభ సభ్యుడిగా వెళ్ళాలంటే అందుకు చాలా సమయం ఉంది కాబట్టి ఢిల్లీలో అధికార ప్రతినిధిగా ఉండాలనే చంద్రబాబు ఒత్తిడి చేస్తున్నారు. దీంతో జయదేవ్ ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో జయదేవ్ చంద్రబాబు నిర్ణయించినట్లు ఢిల్లీలో అధికార ప్రతినిధి అవుతారా? లేక జయదేవ్ ఆశిస్తున్నట్లు రాజ్యసభలో అడుగుపెడతారా? అన్నది చూడాల్సివుంది.

## శ్రీకాళహస్తిని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

### తెలుగుదేశం నాయకులు

**పెన్ పవర్ - శ్రీకాళహస్తి.ఆగస్టు 26**



ప్రభుత్వం ఏర్పడిన 65 రోజుల్లోనే శ్రీ కాళహస్తిలో బొజ్జల సుధీర్ రెడ్డి తనదైన శైలిలో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలుగుదేశం నాయకులు కొనియాడారు. శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయం నందు సోమవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి 65 రోజుల పాలనపై టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, సుబ్బా రెడ్డి, కాంటా రమేష్, మిన్నల్ రవి మాట్లాడారు. శ్రీకాళహస్తి లో జరుగుతున్న అభివృద్ధి, ప్రజల స్వేచ్ఛ కోసం ఫ్రెండ్లీ పోలిసింగ్ వ్యవస్థను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గెలిచిన వారం రోజులలోనే శ్రీకాళహస్తి దేవస్థానన్ని ప్రక్షాళన చేసి గుడి ఆదాయం పెంచారన్నారన్నారు. గత ప్రభుత్వంలో దేవస్థానం నందు వస్తున్న ఆదాయం కంటే 1.2 కోట్లు ఎక్కువ వచ్చేలా చేయండి జరిగిందని చెప్పారు. రాజీవ్ నగర్ నందు అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, కబ్జా కు గురైన స్థలాలను నిజమైన లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బీసీ, గర్ల్స్, ప్రభుత్వ హాస్టల్స్ ను పరిశీలించి రెండు నెలల్లోనే వాటిని అభివృద్ధి చేయడం తో విద్యార్థులు వారి తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపలిటి నందు డ్రైనేజీ సిల్ట్ తొలగించకపోవడంతో వర్షపు నీరు రోడ్లు, ఇంట్లో కి వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు, దానికోసం ఎమ్మెల్యే 50 లక్షల రూపాయలతో సిల్ట్ క్లీనింగ్ చేయించారని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక విధానంతో ప్రజలకు ఉచిత ఇసుక దొరుకుతుందని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభించిందన్నారు. శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేసి ప్రజలు వ్యాపారులు స్వచ్ఛంగా వారి వారి వ్యాపారాలు చేసుకునే విధంగా శాంతి భద్రతలను ఏర్పాటు చేశారని చెప్పారు. బొజ్జల పాలన వచ్చింది - శ్రీకాళహస్తి ఊపిరి పీల్చుకుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, సుబ్బారెడ్డి, కంటా రమేష్, మిన్నల్ రవి, గాదిపాకుల గోపి, సుబ్రహ్మణ్యం నాయుడు, గుత్త విజయ్, అర్ముగాం, కిట్టు, ఖాదర్ తదితరులు;పాల్గొన్నారు.

## పొదిలి సీఐ, ఎస్ ఐ లను కలసిన వరికుంట్ల అనిల్






**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమనలను సోమవారం నాడు తెలుగుదేశం యువ నాయకులు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయా పోలీసు అధికారులను శాలువలతో సత్కరించి, పూల బొకేలు అందజేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొదిలిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 26**

పొదిలిలో సోమవారం నాడు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణ శివారులోని దర్శి రోడ్డులో ఉన్న గో సంరక్షణ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను ఎంతో ఘనంగా, అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు గోపూజ, గాయత్రి హోమం జరిపించారు అలాగే గో సంరక్షణ కేంద్రంలోని గోవులకు పండ్లు, పచ్చి గ్రాసం అందిం చి, తమ మానవతను చాటుకున్నారు ఈ వేడుకల్లో పాల్గొన్న బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రాచీన భారతీయ సంస్కృతి, సంపదలకు ప్రతీక గోమాతగా అభివర్ణించారు గోమాతను పూజించడం తోపాటు ఆదరించడం మన భారతీయ సంస్కృతికి ముఖ్య లక్షణం అన్నారు అలాగే గోమాత విశిష్టతను విజయలక్ష్మి అందరికీ అర్థమయ్యేలా వివరించారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, గో సంరక్షణ కేంద్రం గౌరవాధ్యక్షులు అప్పల వెంకట సత్యనారాయణ, అప్పల శంకరరావు, గో సంరక్షణ కేంద్రం కమిటీ కార్యదర్శి జగదీశ్వర రావు, కోశాధికారి నాగరాజు, ఆకుపాటి లక్ష్మణ, వై వెంకట మోహన్ రావు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.